# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంచిక :02 సంపుటి :176 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 సోమవారం సెప్టెంబర్ 15 2025


## కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌కు వంతపాడింది

-కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ప్రధాని మోదీ

-జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి పాకిస్థాన్‌కు మద్దతిచ్చిందన్న ప్రధాని

-ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని ఆరోపణ

-అసోంలో చొరబాటుదారులకు ఆ పార్టీయే రక్షణ కల్పించిందని విమర్శ

-1962 చైనా యుద్ధంలో అసోంను కాంగ్రెస్ వదిలేసిందని ధ్వజం

అసోంలో గిరిజనుల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని వెల్లడి



కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ భద్రతను పణంగా పెట్టి, జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసి కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌కు కొమ్ముకాసిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలపై నిప్పులు చెరిగారు. ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని మోదీ ఆరోపించారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం పెట్రేగిపోయింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, మన సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీసేలా పాకిస్థాన్ వాదనలకు కాంగ్రెస్ వంత పాడింది. మన సైన్యానికి అండగా నిలవాల్సింది పోయి, పాక్ సైన్యానికి మద్దతుగా నిలిచింది" అని ప్రధాని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారి గొంతును కాంగ్రెస్ బలోపేతం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. అసోంలోని మరో ప్రాంతమైన గోలాఘాట్‌లో జరిగిన సభలో చొరబాట్ల అంశాన్ని మోదీ ప్రస్తావించారు. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు రక్షణ కల్పించిందని విమర్శించారు. దీనివల్ల అసోం జనాభా స్వరూపంలో పెను మార్పులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యతిరేక శక్తులను కాపాడటమే కాంగ్రెస్ విధానమని ఆయన ఆరోపించారు. 1962 చైనా యుద్ధం నాటి పరిస్థితులను కూడా మోదీ గుర్తుచేశారు. "అప్పటి ప్రధాని నెహ్రూ అనుసరించిన విధానాల వల్ల చైనా సైనికులు దూసుకువస్తున్నప్పుడు అసోంను, ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసింది. ఆనాటి నిర్లక్ష్యం మిగిల్చిన గాయాలు అసోం ప్రజల మనసుల్లో ఇంకా పచ్చిగానే ఉన్నాయి" అని మోదీ అన్నారు.

అయితే, తమ బీజేపీ ప్రభుత్వం అసోంను చొరబాటుదారుల నుంచి విముక్తం చేసేందుకు కట్టుబడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. స్థానిక గిరిజనుల హక్కులను కాపాడేందుకు వారికి భూమి పట్టాలు అందిస్తూ భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన వివరించారు.

## హిందీని ఆ ఒక్క రంగానికే పరిమితం చేయొద్దు: అమిత్ షా

హిందీని కేవలం సంభాషణలకు, అధికారిక కార్యకలాపాలకు మాత్రమే పరిమితం చేయకూడదని, సైన్స్, టెక్నాలజీ, న్యాయం, పోలీసు యంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు. హిందీ దివస్ సందర్భంగా ఆదివారం జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు. ఐక్యరాజ్యసమితి, జీ-20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ హిందీలో మాట్లాడి భారతీయ భాషల గౌరవాన్ని ఇనుమడింపజేశారని గుర్తుచేశారు. బానిసత్వపు



చిహ్నాల నుంచి దేశానికి విముక్తి కల్పించేందుకు ప్రధాని మోదీ తీసుకున్న 'పంచ ప్రాణ్' (ఐదు ప్రతిజ్ఞలు)లో భాషలకు కూడా కీలక పాత్ర ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చెప్పిన మాటలను ఆయన ఉటంకించారు. 'స్వరాజ్, స్వధర్మం, స్వభాష' అనే మూడు అంశాలు దేశ ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్నాయని అన్నారు. పిల్లలకు వారి మాతృభాషలోనే విజ్ఞానాన్ని అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. వేరే భాషలో నేర్చుకోవడం వల్ల పిల్లల అభ్యాస సామర్థ్యం 30 శాతం వరకు తగ్గిపోతుందని ఆయన పేర్కొన్నారు. 'భారతీయ భాషా అనుభాగ్' ఏర్పాటుతో అధికార భాషా విభాగం ఇప్పుడు పూర్తిస్థాయి శాఖగా మారిందని ఆయన తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పవన్ ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు

మాజీ మంత్రి, వైసీపీ మహిళా నేత రోజాపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్‌ను విమర్శించే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పవన్ కల్యాణ్‌పై రోజా చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ, ఆమె నైతికతను, గతంలో మంత్రిగా ఆమె పనితీరును దుర్గేశ్ సూటిగా ప్రశ్నించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ, "జబర్దస్త్ లాంటి కార్యక్రమాల్లో విన్యాసాలు చేసిన మీకు, పవన్ కల్యాణ్ గురించి మాట్లాడే అర్హత ఉందా?" అని నిలదీశారు. గత ప్రభుత్వంలో పర్యాటక శాఖ మంత్రిగా పనిచేసిన రోజా, ఆ శాఖ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కేవలం విమర్శలు చేయడం తగదని అన్నారు. పవన్ కల్యాణ్‌కు, మీకు పోలికే లేదని దుర్గేశ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. "పవన్ కల్యాణ్‌కు సినిమాలు మాత్రమే ఉన్నాయి, కానీ మీకు కబ్జాలు, దొంగ వ్యాపారాలు ఉన్నాయి" అంటూ సంచలన ఆరోపణలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పవన్ కల్యాణ్ ఎన్నడూ అలసత్వం చూపలేదని, ఆయన నిబద్ధతను ప్రశ్నించే హక్కు రోజాకు లేదని స్పష్టం చేశారు. రాజకీయ విమర్శలు చేసే ముందు, మంత్రిగా తన హయాంలో జరిగిన అభివృద్ధిపై సమాధానం చెప్పాలని దుర్గేశ్ సవాల్ విసిరారు.



## రాష్ట్రంలోని అన్ని బస్ స్టేషన్లను ఆధునీకరించాలి

- రోజుకు లక్ష మంది రాకపోకలు... తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలి: సీఎం చంద్రబాబు

-తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణానికి సన్నాహాలు

-రోజుకు లక్ష మంది ప్రయాణికుల సామర్థ్యంతో నిర్మాణం-హెలిప్యాడ్, మాల్స్, మల్టీప్లెక్స్‌లతో కూడిన డిజైన్లు

-భవిష్యత్ అవసరాల కోసం ప్రతి బస్సుకు ఈవీ చార్జింగ్ సౌకర్యం

-బస్ స్టేషన్ నమూనాలను పరిశీలించి అధికారులకు సీఎం సూచనలు

రోజురోజుకు పెరుగుతున్న యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మించాలని, అన్ని సౌకర్యాలతో ఆకట్టుకునేలా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆదివారం నాడు క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్ మెంట్ లిమిటెడ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు... నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా బస్ బే ఉండాలని, హెలిపాడ్ సౌకర్యంతో పాటు, రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీ ప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలని అధికారులకు సూచించారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు 2 ఏర్పాటు చేయాలని, సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలు తీర్చుకునేలా చూడాలన్నారు. మొత్తం 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించ తలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది నిత్యం రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేయాలన్నారు.

భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతీ బస్సుకు చార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. దీనికి సంబంధించి మొత్తం 5 మోడల్స్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. వాటిని మరింత అభివృద్ధి చేయాలన్నారు. దీనికోసం స్టేక్ హోల్డర్లతో సమావేశం



నిర్వహించాలన్నారు. అలాగే రాష్ట్రంలో అన్ని బస్ స్టేషన్లు ఆధునీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచనలు చేశారు

## చిరుద్యోగులకూ నో వర్క్ నోపే.. కానీ ఎమ్మెల్యేలకు ఎందుకు వర్తించొద్దు?: అయ్యన్న పాత్రుడు

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజలు తమను ఎన్నుకున్నారనే విషయాన్ని కొందరు ప్రజాప్రతినిధులు విస్మరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజల సమస్యలపై చర్చించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా ఎమ్మెల్యేలపై ఉందని చెప్పారు. అయితే, కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీకి హాజరుకావడంలేదని విమర్శించారు. అసెంబ్లీకి డుమ్మా కొట్టినా నెలనెలా జీతం మాత్రం తీసుకుంటున్నారని విమర్శించారు. ఈ మేరకు తిరుపతిలో ఆదివారం



నిర్వహించిన జాతీయ మహిళా సాధికారిత సదస్సులో అయ్యన్న పాత్రుడు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ.. 'ఏడాదిలో అసెంబ్లీ సమావేశాలు జరిగేది కేవలం 45 రోజులు మాత్రమే.. ఆ కొద్ది రోజులు కూడా అసెంబ్లీకి రాకపోతే ఎలా? ఉద్యోగులు విధులకు హాజరు కాకుంటే జీతంలో కోత పెడతారు. చిరుద్యోగులకు సైతం 'నో వర్క్ – నో పే' విధానం అమలుచేస్తున్నారు. కానీ, కొంతమంది ఎమ్మెల్యేలు మాత్రం అసెంబ్లీకి హాజరు కాకున్నా పూర్తి జీతం తీసుకుంటున్నారు. ఈ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై లోక్‌సభ స్పీకర్ మార్గదర్శకాలు ఇవ్వాలి" అని ఏపీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కోరారు.

## దేవాన్ష్‌కు నా దీవెనలు: నారా భువనేశ్వరి

నారా వారి కుటుంబంలో సంతోషం వెల్లివిరిసింది. కేవలం పదేళ్ల వయసులోనే నారా దేవాన్ష్ అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రతిష్ఠాత్మక గౌరవాన్ని అందుకున్నాడు. చదరంగంలో కనబరుస్తున్న అద్భుత ప్రతిభకు గుర్తింపుగా లండన్‌లో దేవాన్ష్ కు విశిష్ట పురస్కారం అందించారు. దీనిపై దేవాన్ష్ నాయనమ్మ నారా భువనేశ్వరి సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. లండన్‌లోని చారిత్రక వెస్ట్‌మిన్‌స్టర్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో దేవాన్ష్‌కు 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' గౌరవం లభించింది. చిన్న వయసులోనే చెస్ క్రీడలో క్రమశిక్షణ, అంకితభావంతో దేవాన్ష్ చూపిస్తున్న ప్రతిభకు ఈ పురస్కారం ఒక నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి తన మనవడిని అభినందిస్తూ ఒక ఎమోషనల్ పోస్ట్ చేశారు. "నా ప్రియమైన మనవడు దేవాన్ష్, లండన్‌లోని వెస్ట్‌మిన్‌స్టర్ హాల్‌లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గౌరవాన్ని అందుకున్నందుకు నా ప్రేమ, ఆశీస్సులు. పదేళ్లకే చెస్‌లో నీ ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం మా కుటుంబానికి ఎంతో గర్వకారణం. నువ్వు ఇలాగే ఉజ్వలంగా రాణిస్తూ మరెన్నో మైలురాళ్లు అందుకోవాలి" అని ఆమె ఆకాంక్షించారు.







## 73 లక్షల వ్యయంతో నిర్మించిన కాజువే వంతెనన్ను ప్రారంభించిన పలువురు శాసనసభ్యులు

ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం పట్టెనపాలెం లో బ్రిడ్జి వద్ద 73 లక్షల తో నిర్మించిన కాజ్ వే వంతెన ను ప్రారంభించిన శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ,పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు దాదాపు 25 గ్రామాలకు అనుసంధానం చేసే పట్టిన పాలెం కాజు వే ను గౌరవ శాసనసభ్యులు ప్రారంభించడం ద్వారా అనేక గ్రామాలకు దగ్గర మార్గం ఏర్పడిందని ప్రజలు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు.చింతలపూడి నియోజక వర్గంలోని కొన్ని గ్రామాలు, పోలవరం నియోజకవర్గంలోని గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలోని మరికొన్ని గ్రామాలకు అనుసంధానం చేసే ఈ కాజు వే నిర్మాణం ఆవశ్యకత గుర్తించిన శాసనసభ్యులు రోషన్ కుమార్ త్వరగా పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయాలని భావించి రెడ్డిగణపవరంహ శ్రీనివాసపురం గ్రామాల మధ్య నేడు ప్రారంభించారు..ప్రభుత్వ నుండి నిధులు మంజూరు చేయించి పట్టిన పాలెం వంతెన నిర్మాణాన్ని కూడా త్వరలో పూర్తి చేస్తామని సందర్భంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమం లో మాజీ డీసీసీబీ చైర్మన్ కరాటం రాంబాబు, జడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ మేక ఈశ్వరయ్య, టీడీపీ రాష్ట్ర అధికార పార్టీ ప్రతినిధి చంద్ర శేషు, ఆకుల రాకేష్ కూటమి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల వారి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం....



బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సేవా సంఘం ఏర్పాటైన సందర్భంగా ఉమ్మడి కడప జిల్లా కు సంబంధించి బద్వేల్ పట్టణంలో బద్వేల్ పట్టణంలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు బద్వేల్ పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో పేదలకు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ ఉపాధ్యక్షులు కొండపల్లి దేవి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, అపోహ ప్రెసిడెంట్ రెడ్డయ్య, కొండపల్లి సుభాష్ కుమార్, తల్లం సుధాకర్ విచ్చేసి వారి చేతులమీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు మనసారా కోరుకున్నారు ప్రతినిత్యము నాయకులతో అధికారులతో ప్రజలతో మమేకమవుతూ ముందుకు వెళుతూ ఉండడమే కాకుండా ఇలాంటి కార్యక్రమాలను చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.



## కారంపూడిలో ఎం.ఎస్. హాస్పటల్ ప్రారంభం

### -హాస్పటల్ ప్రారంభించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



కారంపూడి, మండల జర్నలిస్టు ఆర్కే (శుభోదయం న్యూస్): కారం పూడిలో ఆదివారం ఎం.ఎస్. హాస్పటల్ ను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. ఆధునిక సౌకర్యాలతో రూపొందించిన ఈ ఆసుపత్రి ద్వారా గ్రామ ప్రజలకు సకాలంలో, నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు అవసరమైన వైద్య సదుపాయాలు అందించటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ప్రజలకు చికిత్స కోసం ఇకపై దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, ఆసుపత్రిని వినియోగించుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవాలని ఆయన సూచించారు.వైద్యసేవల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి పౌరుడు సమానంగా వైద్యసేవలు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైదులు డాక్టర్ కె శంతన్, చల్లా వెంకటేశ్వరరావు , లాయర్ భవనం నరసింహ రెడ్డి, చింతా సాంబయ్య, టీడీపి నేతలు పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య , గోళ్ల సురేష్ యాదవ్, చప్పిడి రాము, జాస్తి గంగరావు, కటికల బాలకృష్ణ, నాగారపు రాముడు,బొమ్మిన శేషగిరి, కర్ణా అమర సైదారావు ,జనసేనా నేతలు బుసా రామాంజనేయులు , కృష్ణ బాబు,లక్ష్మయ్య , బీజేపీ నేతలు శెట్టి హనుమంతు రావు స్థానిక నాయకులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రహదారుల పరిస్థితి దయనీయం

### -పట్టించుకోని అధికారులు....





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం బద్వేల్ మండల%శీ% లోని బయనపల్లె గ్రామం క్రాస్ రోడ్ నుండి గొడుగునూరు పుట్టాయిపల్లి కమలకూరు మన్యం వారి పల్లె కుమ్మరి వారి పల్లె మీదుగా వెళ్లే ముత్తుకూరు రోడ్డు హస్తవ్యస్తంగా కంపచెట్లతో అలుముకపోయి వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడక్కడ యాక్సిడెంట్లు కూడా జరుగుతున్నాయి వీటిపై అధికారులు ఎటువంటి చలనం లేకుండా అధికారులు తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా వాటిని గమనించి వాహనదారులు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తక్షణమే కంప చెట్లను తొలగించవలసిందిగా కోరుచున్నాము.

## దళితులు రాజ్యాధికార దిశగా ఎదగాలి

# రాజ్యాంగాన్ని కాపాడాలి



ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా ఏలూరు లేడిస్ క్లబ్ లో ఈరోజు మాల మహాసేన జాతీయ అధ్యక్షులు ఆలగా రవికుమార్ అధ్యక్షతన జాతీయ మరియు రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాల మహాసేన నాయకులు పాల్గొన్నారు. దళిత సమాజ అభ్యున్నతకై పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆలగా రవికుమార్ నాయకత్వాన్ని పోరాట పటిమను, నీతి నిజాయితీ గల నాయకుడని, ఆయన యొక్క నాయకత్వ లక్షణాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాల మహాసేన నూతన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వాసే జయపాల్ ని నియమించారు. జాతీయ ముఖ్య సలహాదారు గా తోట రాజు, ఎడ్యుకేషన్ సెక్టార్ అధ్యక్షులుగా వాసే రత్నం, ఏలూరు జిల్లా అధ్యక్షులుగా నిట్టా శ్రీను,జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా నల్లమిల్లి నాని, జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులుగా మెరుగు అభిషేక్ కుమార్, గన్నవరం అధ్యక్షులుగా నత్త జయరాజ్ ఇంకా వివిధ నియోజకవర్గ మండల స్థాయి గ్రామస్థాయి అధ్యక్షులను నియమించడం జరిగింది. కొత్తగా ఎన్నుకొనిన నాయకులను ఉద్దేశించి జాతీయ అధ్యక్షులు అలగా రవికుమార్ మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని నిస్వార్థంగా జాతి కోసం పోరాడాలని రాజకీయ పార్టీలకు అతీతంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడుస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్మిన అగస్టిన్, జాతీయ కార్యదర్శి పల్లెం ఏడుకొండలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరిపల్లి పెద్దిరాజు , రాష్ట్ర కోఆర్డినేటర్ పాతపాటి ఫణితో పాటు ఇతర రాష్ట్ర కార్యదర్శులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల్లో పొంగుతున్న కొండవాగులు



ఏలూరు జిల్లా ప్రతినిధి –ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం ఉధృతంగా ప్రవహిస్తున్న పట్టెన్నపాలెం వద్ద ఉన్న జల్లేరు వాగు పూచికపాడు, రాచన్నగూడెం మధ్య కొండవాగు పొంగడంతో నిలిచిన రాకపోకలుగుబ్బల మంగమ్మ ఆలయం వద్ద ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులువాగులు పొంగుతున్న కారణంగా ఆదివారం ఆలయానికి వచ్చే భక్తులు ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలని కమిటీ సూచనలు పొంగిన కొండ వాగులు ప్రజలెవరూ దాటవద్దని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు.

# టీ. నరసాపురం మండలంలో భారీ వర్షాలు

## వాగులు దాటవద్దని పోలీసుల విజ్ఞప్తి

టి. నర్సాపురం, మండలం రిపోర్టర్ – మంగరాజు (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కే. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు, టీ. నరసాపురం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు పొంగి పొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో జీలుగుమిల్లి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు యొక్క ఆధ్వర్యములో, టీ. నరసాపురం ఎస్ఐ జయబాబు మరియు వారి సిబ్బంది కలిసి పోలీస్, రెవెన్యూ సిబ్బందితో పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేశారు.ప్రజలు ప్రవహిస్తున్న వాగులను దాటే సాహసం చేయవద్దని, ప్రాణాలకు తెగించి రిస్క్ తీసుకోవద్దని పోలీసులు ప్రజలకి విజ్ఞప్తి చేశారు.వాగుల ఉధృతి తగ్గిన తర్వాత మాత్రమే సురక్షితంగా మీ గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.స్టాపర్ల ను తొలగించవద్దు ప్రమాదకర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన స్టాపర్‌లను పక్కకు నెట్టి ప్రమాదాలకు గురికావద్దని కోరారు. పోలీసులకు సహకరించండి భద్రతా సిబ్బంది ఇచ్చే సూచనలను పాటించి, అందరూ సహకరించాలని అభ్యర్థించారు.అధికారులు మరియు సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రజల భద్రతకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, సురక్షితంగా ఉండాలని పోలీసు అధికారులు ప్రజలని కోరుతున్నారు.




## ఫైనాన్స్ మాఫియాతో కుదేలవుతున్న

# పేదలు, చిన్న చిన్న వ్యాపారస్తులు



వెంకటగిరి, నియోజకవర్గం ఇన్చార్జ్ – వీసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండల కేంద్రంలో వడ్డి మాఫియాతో మండల కేంద్రంలో వడ్డి వ్యాపారస్తులు తండల్, వారపు వడ్డీ రోజువారి వడ్డీ మాఫియాతో చిన్నచిన్న వ్యాపారస్తులు, దినసరి కూలీలు, పేదలు అధిక వడ్డీతో జీవితాలు బజార్ ఫాలో అవుతున్నాయి, పేదలు తమ ఆర్థిక అవసరాల కోసం వ్యాపారాల కోసం నెలకు నూటికి పది నుండి 20 రూపాయలు వడ్డీ వ్యాపారస్తు దగ్గర అప్పులు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు వంద రోజులలో తీర్చే తండల్ బిజినెస్, మరికొందరు వారపు వడ్డీలు, రోజువారి వడ్డీలతో మూడు పూలు ఆరు కాయలు గా సాగుతుంది. మార్లగుంట, డక్కిలి,వెంబలూరు, ఈ గ్రామాలకు సంబంధించిన పదిమంది వరకు తండలు, వారపు వడ్డీ రోజువారి వడ్డీలు వ్యాపారాలు చేస్తున్నారు, కొందరైతే పేకాట క్రికెట్ బెట్టింగ్ తాగుడు కూడా రోజువారి వడ్డీకి డబ్బులను సమకూరుస్తున్నారు. వారి వలలో చిక్కుకున్నవారు రోజువారి వడ్డీలు కట్టలేక ఇంటి నందు వస్తువులు ఆడువారి తాళిబొట్టు సైతం కుదవ పెట్టి పరువు కాపాడుకుంటున్నారు అప్పులు చేర్చలేని పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారస్తులు షాపులు దగ్గరికి వెళ్లి గొడవ చేయటం, మరికొందరైతే ఏకంగా వాళ్ళ ఇంటి దగ్గరికి వెళ్లి బెదిరింపులకు దిగుతున్నారు, మా డబ్బు కట్టకుంటే మీరు ఈ భూమ్మీదే ఉండరని బెదిరిస్తూ మానసికంగా వేధిస్తున్నారు, తమ గోడు ఎవరికైనా చెప్పుకోవాలన్నా తమను బాకీలు కట్టమని చెప్పే వారే కానీ అధిక వడ్డీలు ఎందుకు కట్టాలని, అధిక వడ్డీలకు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించేవారు లేకపోవటం కనబడుతుంది. మరి కొంతమంది వడ్డీ వ్యాపారస్తులు డబ్బు ఇచ్చేటప్పుడు తండల అని చెప్పి తండల్ ముగిసిన తర్వాత ప్రామేసర్ నోటు అడిగితే మేము ఇచ్చింది తండలకు కాదు రోజువారి వడ్డీకి అని చెప్పి ప్రామిసర్ నోట్ ఇవ్వటం లేదు మీరు పూర్తి అమౌంట్ ఇస్తే గాని ప్రామిస్ నోటు ఇవ్వమని బెదిరిస్తున్నారు, మొరపెట్టుకున్న మా దగ్గర ప్రామిసరీ నోట్స్ ఉన్నాయని బెదిరిస్తున్నారు, అలాగే షాపు దగ్గరకి ఒక అయిదారు మందికి మద్యం ఇప్పించి షాపుల దగ్గర పంపించి అసభ్యకరమైన పదజాలతో మమ్మల్ని వేధిస్తున్నారు. ఈ వ్యాపారులు మండల కేంద్రంలోని కాకుండా గ్రామాలు కూడా బాగా విస్తరించింది, కొందరైతే ఈ బాకీలు కట్టలేక గ్రామాలను విడిచిన పరిస్థితి కూడా ఉంది ఇప్పటికైనా యు వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలకు ఎటువంటి ప్రాణహాని జరగకముందే సంబంధిత అధికారులు వడ్డి మాఫియా పై ప్రత్యేక దృష్టి ఉంచి వారి ఆగడాలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.



# చేవెళ్లలో మిట్ట వెంకట రంగారెడ్డి అనే యోగ గురువుకు హనీ ట్రాప్..

శంకర్పల్లి, శుభోదయం న్యూస్, ప్రతినిధి ప్రవీణ్ : చేవెళ్ల లో యోగా ఆశ్రమం నిర్వహిస్తున్న మిట్ట వెంకట రంగారెడ్డి వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు ఉన్నాయని తెలుసుకున్న అమర్ మరియు ఇద్దరు మహిళలతో మిట్ట వెంకట రంగారెడ్డి కి వల విసిరారు. అనారోగ్య సమస్యల పేరుతో మిట్ట వెంకట రంగారెడ్డి యోగ ఆశ్రమంలో చేరిన ఇద్దరు మహిళలు కొద్ది రోజులు మిట్ట వెంకట రంగారెడ్డి తో క్లోజ్ గా మూవ్ అయిన ఇద్దరు మహిళలు సన్నిహితంగా ఉన్న ఫోటోలు, వీడియోలను చూపించి బ్లాక్ మెయిల్ కు దిగిన అమర్ మరియు ఇద్దరు మహిళలు మొదట 50 లక్షల రూపాయలు డిమాండ్ చేసినారు. అమర్ అండ్ గ్యాంగ్ భయపడి 50 లక్షల చెక్కులు ఇచ్చినాడు అవి కాకుండా మరో రెండు కోట్లు డబ్బులు ఇవ్వాలని మిట్ట వెంకట రంగారెడ్డిని బ్లాక్మెయిల్ చేసినారు, దీంతో గోల్కొండ పోలీసులకు ఫిర్యాదు చేసిన మిట్ట వెంకట రంగారెడ్డిఈరోజు రెండు కోట్లు ఇస్తానని గోల్కొండకు అమర్ అండ్ గ్యాంగ్ ను పిలిచినాడు, గోల్కొండకు వచ్చిన ఐదుగురు నిందితులుఅమర్, మౌలాలి, రాజేష్ మంజుల, రజిని ఐదుగురిని గోల్కొండ పోలీసులు అరెస్టు చేసినారు.

# మిర్జాగూడ కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



శంకర్‌పల్లి, శుభోదయం న్యూస్, ప్రతినిధి ప్రవీణ్: శంకర్‌పల్లి మండల పరిధిలోని మిర్జాగూడ గ్రామంలో నూతన కురుమ సంఘం కమిటీని మండల అధ్యక్షుడు బండమిది వెంకటయ్య, ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్, బర్నీ రాజు, మాజీ వైస్ ఎంపిపి కురుమ వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఒగ్గు కుమార్, ఉపాధ్యక్షులుగా కంది లక్ష్మణ్, ఎండికోల శ్రీశైలం కురుమ టెట్, సెక్రటరీగా రాచురి ప్రభాకర్, జాయింట్ సెక్రెటరీగా కోటె వంశీ, ఒగ్గు వినయ్, సాయి, కోశాధికారి ఒగ్గు శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురుమ సంగం అభివృద్ధి కోసం కృషి చేయాలని, కురుమల ఐక్యత కోసం పాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు మల్లేష్ ఉన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 14 (శుభోదయం న్యూస్):
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం సావర్గావ్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త పండరి భార్య లక్ష్మి భాయి శుక్రవారం రోజున గుండెపోటుతో హఠాన్మరణం చెందారు విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆదివారం వారి స్వగ్రామం సావర్గావ్ గ్రామంలో వెళ్లి వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి మనోధైర్యాన్ని కలిపించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ అన్ని విధాలుగా కార్యకర్తలను కాపాడుకుంటుందని ఎటువంటి సమస్యలున్న పార్టీ కార్యకర్తలను బాధితులను పంచన పెట్టుకుని వారి బాగోగులే పార్టీకి ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కిషన్ పవర్, అశోక్ పటేల్,పెద్ద కొడపగల్ మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నాల్చార్ రాజు, బసవరాజ్ పటేల్, మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి, కాశీరం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తంగడపల్లి కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



శంకర్పల్లి, (శుభోదయం న్యూస్) ప్రతినిధి ప్రవీణ్ :
ప్రజా నాయకుడికి విస్తృత స్థాయిలో శుభాకాంక్షల వెల్లువ
చేవెళ్ల మండల తంగడపల్లి కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎలివేటి శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఈరోజు ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆయన ఇంటికి అభిమానులు, కార్యకర్తలు, బహుమతులు, పూలమాలతో వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తంగడపల్లి అనుబంధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఆయనను సన్మానించారు. ప్రతి ఒక్కరూ శ్రీకాంత్ రెడ్డి ను "ప్రజల మధ్య ఎల్లప్పుడూ ఉంటూ సేవ చేసే మన నాయకుడు" అంటూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల పట్టణ ప్రజలు కూడా చరవాణి (ఫోన్ కాల్స్, సందేశాలు) ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనపై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.అలాగే అతిథుల కోసం అనేక రకాల ప్రత్యేక వంటకాలు వడ్డించారు. రుచికరమైన పులిహోర, బిర్యానీ, కూరగాయ వంటకాలు, పాయసం, స్వీట్లు వంటి వంటకాలతో విందు రాజకీయం కొనసాగింది. వచ్చిన ప్రతి ఒక్కరూ ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తూ వేడుకలో భాగమయ్యారు. చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి దేవర సుమత వెంకట్ రెడ్డి గోనె ప్రతాప్ రెడ్డి స్వయంగా వచ్చి శ్రీకాంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ మా పార్టీకి అంకితభావంతో పనిచేసే విశ్వసనీయ నాయకుడు. ప్రజలతో అనుబంధం, సేవా తపన, పట్టుదల %–% ఇవన్నీ ఆయన వ్యక్తిత్వాన్ని మరింత బలంగా నిలబెడుతున్నాయి. భవిష్యత్తులో పెద్ద రాజకీయ బాధ్యతలు నిర్వర్తిస్తాడని నాకెంతో నమ్మకం ఉందని చెప్పారు.జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా జరగగా తంగడపల్లి మాత్రమే కాదు, మొత్తం చేవెళ్ల మండలం నిండా పుట్టినరోజు సందడి నెలకొంది. "ప్రజలతో ఉండే తత్వమే శ్రీకాంత్ రెడ్డి బలం" అని హాజరైన వారంతా చర్చించుకుంటున్నారు.తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ మీడియా ద్వారా పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి దేవర సుమతవెంకటరెడ్డి గోనె ప్రతాపరెడ్డి ఎలిగేటి సురేందర్ రెడ్డి బాల్ రెడ్డి తంగడపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివిధ సంఘాల నాయకులు తరలితులు పాల్గొన్నారు.

# పార్టీలో సేవలు చేసే వారికి పదవులు లేవా....?

## జనసేన పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు చిరంజీవిలా నరసింహారావు



బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్): చిన్ననాటి నుండి చిరంజీవి అభిమానిగా ఆ తర్వాత జనసేన పార్టీ జెండా పట్టుకుని నిరంతరం పార్టీకి ఎంత కృషి చేసిన మమ్మల్ని గుర్తించకపోవడం బాధాకరం నిరంతరం జనసేన పార్టీకి సేవ చేసే వారిని మర్చిపోవడం ఎంతవరకు న్యాయం అన్నారు, ఇటీవల జరిగిన సత్రం కమిటీలో నెంబర్ గా కూడా మేము కనపడలేదా అని ప్రశ్నించారు, ఇంత వయసు వచ్చినా చిన్నపిల్లాడి లాగా జండా పట్టుకుని జనసేన పార్టీకి సేవ చేయడం సభ్యత్వాలు చేర్చడం తప్ప అన్నారు, బాపట్ల నియోజకవర్గం లో జనసేన పార్టీకి సేవలు చేసే బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత లేకపోవడం చాలా బాధాకరం అన్నారు, త్వరలోనే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని కలుస్తామన్నారు ఆ తర్వాత మా నిర్ణయాలు తెలియపరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రణభేరి జాతాను జయప్రదం చేయండి: యూటీఎఫ్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): పశ్చిమ రాయలసీమ జిల్లాలో సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు నిర్వహించే రణభేరి జాతాను జయప్రదం చేయాలని యూటీ ఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సు రేష్ కుమార్ పిలుపు నిచ్చారు. నంద్యాల జిల్లా కేంద్రం లోని నిశాంతి భవన్ లో ఏర్పాటు చేసిన జిల్లా కౌన్సిల్ సమావేశం లో ఆయన కార్యకర్తలను ఉద్దే శించి విద్యారంగం లో నెలకొన్న సమస్యలు గురించి మాట్లాడా రు.ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనివ్వకుండా బోధనేతర కార్యక్రమాల తో ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారని, ఫలితంగా పేద విద్యార్థులు చదువుకు దూర మవుతున్నారని, పాఠశాలలు బలహీన మవుతున్నాయి అని ఆయన అన్నారు. అటెండెన్స్ తో మొదలు పెట్టి సాయంత్రం వరకు ఆన్ లైన్ పనుల తోనే ఉపాధ్యాయులు గడపాల్సి వస్తున్నదని,అందువలన విద్యార్థులు ప్రైవేట్ పాఠశా లలకు తరలి పోతున్నారని ఆయన వాపోయారు.రెండు సంవత్సరాల నుంచి 4 డి ఏ లు పెండింగ్ లో ఉన్నా యి అని,2023 లో అమలు చేయాల్సిన పి.అర్.సి గురించి ప్రస్తావనే లేదని,2021 డిసెంబ ర్ లో అప్లై చేసుకున్న సరెండ ర్ లీవ్ బకాయిలను ఇంతవ రకు మంజూరు చేయ లేదు అని పై సమస్యల సాధన కొరకు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రణభేరి జాతాను ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యద ర్శులు పి.వీ.ప్రసాద్,జె.సుధాకర్ లు మాట్లాడుతూ కర్నూలు లో రణభేరి జాతా 15 న ప్రారం భిస్తున్నామని ఆదోని మీదుగా అనంతపురం లో ప్రవేశించి, సత్య సాయి జిల్లా,అన్నమ య్య జిల్లా, కడప జిల్లా మీదుగా నంద్యాల జిల్లా లో 18 వ తేదీ సాయంత్రం కు ప్రవే శిస్తుంది అని,ఆళ్లగడ్డ,నంద్యా ల,కోవెలకుంట్ల,బనగాన పల్లె, డోన్ లో జాత ముగుస్తుందని వారు అన్నారు.ఈ జాతా మొత్తం 5 రోజులు సాగుతుం ది. యూటీఎఫ్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ రణభేరి జాతాను జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసు బేరర్లు ఐజయ్య సుబ్బారాయు డు, సత్య ప్రకాష్, నాగ స్వామి నాయక్, %ూా.ఖ%.సుజాత,బాబా ఫక్రుద్దీన్,రామ్ మోహన్,షమీ మ్ భాను,మూర్తు జావళి,రామ కృష్ణుడు,కిషోర్,నరసింహ రెడ్డి, ఖాసిం,అరవింద్ కుమార్,జాకీ ర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ దస్త గిరి,సభ్యులు రమణ,జాన్సన్, మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు, జిల్లా కౌన్సిలర్స్ సబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎంపిటిసి గుండేరావు పాటిల్ ను పరామర్శించిన.. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 14 (శుభోదయం న్యూస్) : కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటిసి గుండె రావు పటేల్ తల్లి శుక్రవారం రోజున మృతి చెందడంతో విషయం తెలుసుకున్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే ఆదివారం వారి స్వగ్రామనికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కలిపించారు ఈ కార్యక్రమంలో పెద్ద కొడపగల్ మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుమల రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, బిచ్కుంద మాజీ మార్కెట్ చైర్మన్ నాల్చర్ రాజు, బసవరాజ్ పటేల్, ఖండే రావు పటేల్, దస్త రెడ్డి, గోవింద్ రెడ్డి, బాబా రావు పటేల్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# అన్నారం ఫారెస్ట్ లో అధికారుల తనిఖీలు

## -అక్రమ కబ్జాలు కథనానికి స్పందన

పాపన్నపేట,సెప్టెంబర్14 (శుభోదయం న్యూస్): పాపన్నపేట మండల పరిధిలోని అన్నారం ఫారెస్ట్ లో ఆదివారం రోజు ఫారెస్ట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.ఈసందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కుతుబుద్దీన్ సయ్యద్ మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడారు.ఇటీవల పలు దిన పత్రికల్లో వచ్చిన వార్త పత్రికల ఆధారంగా హైదరాబాద్ ఫారెస్ట్ అధికారుల ఆదేశాలతో మెదక్ డిఎఫ్ఓ సూచనల మేరకు విచారణకు వచ్చినట్లు చెప్పారు.అక్రమార్కులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగులపై హరీష్ రావ్‌ది మొసలికన్నీరు ..

## -డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ..

సిద్దిపేట, జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి టీ ఎస్ పి ఎస్ సీ లో ఉద్యోగాలు అమ్ముకున్నారని, అంతే కాకుండా క్వశన్ పేపర్స్ లీకులు చేసి కోట్లు సంపాదించారని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... నిన్న జాబ్ మేళాలో హరీష్ రావు మాట్లాడుతూ టీ ఎస్ పి ఎస్ సీ లో ఉద్యోగులు మంత్రులు ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. హరీష్ రావు ఆరోపిస్తున్న వాక్యాలను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. హరీష్ రావు ప్రభుత్వం పై కానీ మంత్రులపై కానీ...నిరాదరణమైన వాక్యాలు కానీ అనుచిత వాక్యాలు కానీ చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులుగా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.
గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% లో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి,మల్లి బిఆర్ఎస్ నాయకులే కోర్ట్ లకు వెళ్లిన చరిత్ర మీదని దుయ్యబట్టారు.
10సంవత్సరాలు నోటిఫికేషన్ వేయక నిరుద్యోగుల వయోపరిమితి దాటిపోయి అనేక మంది జీవనం దుర్లభం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కొంతమంది వయసు దాటినవారు ఆశతో ఎదురు చూసి ఉద్యోగ ప్రకటనలు రాక వారికీ నిరాశే మిగిలిందన్నారు. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందన్నారు.
కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేనితనంతో కోర్టులకు వెళుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటంలాడుకుంటున్నారని మండిపడ్డారు.
బిఆర్ఎస్ నాయకులూ ఎలాగో గత పది సంవత్సరాల తెలంగాణను దోచుకున్నారని,కేవలం రాజకీయ లబ్ది కోసమే హరీష్ రావు నిరుద్యోగుల పై మొసలి కన్నీరు కారుస్తూ రాజకీయ డ్రామాలాడుతున్నరని మండిపడ్డారు.
గతంలో సిద్దిపేటలో ఉద్యోగ నియామకాల్లో నిరుద్యోగులకు ప్రభుత్వం ద్వారా ఉచిత కోచింగ్ ఇప్పిస్తూ ,వారికీ ఉచిత భోజనన్నీ హరీష్ రావె తన స్వంత డబ్బులతో కలిపిస్తున్నట్లు బిల్డప్ లిస్తూ,పేపర్లలో టీవీలలో ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. ఎన్నికల్లో నిరుద్యోగుల ఓట్లకోసం డ్రామాలాడారని,కానీ ఆ ఉచిత భోజనాన్ని ప్రభుత్వం ద్వారా పెట్టారన్నారు.కేవలం హరీష్ రావు స్వంత డబ్బాకొట్టుకోవడం తప్ప నిరుద్యోగులకు చేసిందేమిలేదన్నారు.హరీష్ రావు చేసిన కోట్ల రూపాయల అవినీతిపై ఇప్పటికే ప్రభుత్వం విచారణ జరిగిందని,త్వరలో జైలుకు వెళ్లడం కాయమన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులూ ఎఫ్ ఎస్ సీ ఎస్ డైరెక్టర్ రెడ్డి మహేందర్ రెడ్డి ,నాయకులు కల్లూరి నర్సింలు ,మీసం రాజు ,బర్ల స్వామి ,కొరిమి రాజు,కోడెల నాగరాజు ,కిసాన్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

## -త్వరలో సంక్షేమ సంఘం భవన విస్తరణ-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ పెన్షనర్ల సంక్షేమ సంఘం రామచంద్రపురం యూనిట్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్మించిన పెన్షనర్ల సంక్షేమ సంఘం భవనం ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదని సభ్యులు తన దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే భవనంలో గల రామచంద్రాపురం ప్రెస్ క్లబ్ సభ్యులతో చర్చించి మరో అంతస్తు నిర్మించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తాన్ని పెన్షనర్ల సంక్షేమ



సంఘానికి కేటాయించడంతోపాటు.. నూతనంగా 30 లక్షల రూపాయలతో నిర్మించబోయే పై అంతస్తులో ప్రెస్ క్లబ్ కు కార్యాలయం నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎంతో అనుభవం గల ప్రభుత్వ పెన్షనర్లు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తూ అనునిత్యం అండగా నిలుస్తున్న



ఎమ్మెల్యే జిఎంఆర్ ను పెన్షనర్ల ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించింది. ఈసమావేశంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్, పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, జర్నలిస్టులు దుర్గ వల్లభ్, వాసు, సులేమాన్, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# కొండకల్ గ్రామ యుజన విభాగం ఎన్నిక

శంకర్ పల్లి, శుభోదయం న్యూస్, ప్రతినిధి ప్రవీణ్ : గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ మర్రివాగు రాఘవేందర్, వైస్ ప్రెసిడెంట్ తంగేడి పల్లి రాము, జనరల్ సెక్రెటరీ కవ్వగూడం అనిల్, జాయింట్ సెక్రెటరీ టంగటూర్ చంద్రశేఖర్. ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి గారి, గ్రామ పెద్దలు బద్దం సురేందర్ రెడ్డి విలేజ్ ప్రెసిడెంట్ గౌండ్ల లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షులు ఇంద్రసేన రెడ్డి, కొండకల్ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొనటం జరిగింది.

# అమీన్‌పూర్ మున్సిపల్ సేవా పక్షం కార్యాచరణ ప్రణాళిక సమావేశం

అమీన్పూర్, (శుభోదయం న్యూస్): పటాన్‌చేరు నియోజకవర్గం అమీన్‌పూర్ మున్సిపాలిటీ-2లో 'సేవా పక్షం -2025'కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బీజేపీ అమీన్‌పూర్ మండల్-2 యూనిట్ నేడు కీలక ప్రణాళికా సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు కొనసాగు కార్యక్రమాలు. పటేల్‌గూడలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న బిజెపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా బీజేపీ అధ్యక్షులు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి మార్గదర్శకత్వంలో, మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ నాయకత్వం వహించారు. 'సేవా పక్షం' అనేది భారతీయ జనతా పార్టీ చేపట్టిన దేశవ్యాప్త ప్రజాసేవ, సమాజసేవ కార్యక్రమం. అమీన్‌పూర్ మండల్-2 యూనిట్ కార్యాచరణ ప్రణాళిక పార్టీ రాష్ట్ర స్థాయి మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించబడింది.

సెప్టెంబర్ 17: సేవా దివస్. మరియు తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు మరియు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

సెప్టెంబర్ 18: స్వచ్ఛతా అభియాన్

సెప్టెంబర్ 21: రక్తదాన శిబిరం మరియు ఆరోగ్య శిబిరం

సెప్టెంబర్ 25: పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి

సెప్టెంబర్ 27: దివ్యాంగులకు సామగ్రి పంపిణీ

సెప్టెంబర్ 28: బూత్ స్థాయి కార్యకర్తలతో సమావేశం

అక్టోబర్ 2: మహాత్మా గాంధీ మరియు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో ఎలా సమర్థవంతంగా మమేకం కావాలో వారు విలువైన సూచనలు అందించారు.

జిల్లా అధ్యక్షులు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి పార్టీ సందేశాన్ని, సేవలను తీసుకెళ్లి ప్రజలకు అండగా నిలవాలని ఉద్ఘాటించారు. మా లక్ష్యం పార్టీ సందేశాన్ని, సేవలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండడమే" అని ఆయన పేర్కొన్నారు. మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తిగా తీసుకుని, మండలంలోని ప్రతి ఒక్కరూ చురుకుగా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయన వివరణాత్మక కార్యాచరణ ప్రణాళికలను విజయవంతంగా అమలు చేయాలని సభ్యులను ప్రోత్సహించారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగుల అంజిరెడ్డి. మహిళా నాయకురాలు అనూష. మండల ఉపాధ్యక్షులు రాజేంద్ర గౌడ్, శ్రీధర్






రెడ్డి. నాయి కోటి మహేందర్. ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ నల్లగొని, కోశాధికారి రామకృష్ణారెడ్డి. ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మెహర్ ప్రసాద్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆంజనేయులు, యువ మోర్చా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు బాబు నాయక్. సీనియర్ నాయకులు సముద్రాల రాకేష్, రామ్ చందర్ నాయక్. అడివయ్యా. జయ బాలరాజ్. అనిల్. నాయుడు. సుజన్. ఇతర నాయకులు సుధాకర్ రెడ్డి, రాకేష్ కల్వకుంట్ల, వెంకట్, ప్రసాద్. ఏగొండ. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా విద్యా వాలంటీర్ల ఎంపిక

## త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాల ప్రకటన : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్ ): పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో విద్య వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యా వాలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 16 విద్యా వాలంటీర్లు16 ఆయా పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యా వాలంటరీ పోస్ట్ కోసం ప్రధానంగా ఇంటర్మీడియట్ అర్హతతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ఒంటరి మహిళ అభ్యర్థులకు అదరపు మార్కులు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఆయమ్మ పోస్టుల కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణతతో కూడిన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే అధ్యక్షతన ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తో కూడిన ఎంపిక బృందం ఆధ్వర్యంలో ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఎటువంటి సిఫార్సులను అనుమతించకుండా కేవలం మెరిట్ ప్రతిపాదికన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన తుది జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తెలిపారు. అతి త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఆయా మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని మండలాల తహసిల్దార్లు, విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# బడి బస్సులు భద్రమేనా

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్

(శుభోదయం న్యూస్) : గద్వాల్ నియోజకవర్గంలో ఈ విద్యా సంవత్సరంలో జూన్ 12వ.తేదీ నుంచి పాఠశాలలు ప్రారంభమైనా, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల బుక్స్, ఫీజు వసూలుపై చూపుతున్న శ్రద్ధ బస్సులపై చూపడం లేదు. గద్వాల జిల్లా వ్యాప్తంగా 281 బస్సులుండగా ఇంకా కొన్ని బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించలేదు. ఉదయం, సాయంత్రం విద్యార్థులను పాఠశాలలకు తీసుకెళ్లి ఇంటికి చేర్చే బస్సులకు కచ్చితంగా సామర్థ్య పరీక్షలను చేయించుకోల్సి ఉన్నా కొన్ని పాఠశాలల యాజమాన్యాలు ముందుకు రావడం లేదు. ఫిట్నెస్ చేయించని బస్సులపై రవాణా శాఖ అధికారులు కూడా చర్యలు తీసుకోవడం లేదు. గద్వాల్ నియోజకవర్గంలో పలు మండలలో గ్రామాల్లో కొన్ని ప్రమాదాలు జరిగినప్పటికీ ఇప్పటివరకు రవాణా శాఖ చర్యలు తీసుకోవడం లేదు

ఏమైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే రవాణా శాఖ అధికారులు హడావుడి చేస్తారే తప్ప, తరచుగా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా డ్రైవింగ్ పై అవగాహన, నిరంతర నిఘా, తనిఖీలు చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి.





# 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సంగెం, (శుభోదయం న్యూస్):

సంగెం మండలంలోని బొల్లికుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం1996- 97 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. 29 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి ఈ ఆత్మీయ సమ్మేళనంతో కలుసుకోవడం చాలా సంతోషంతో సంబరపడుతూ సందడి చేశారు. ముందుగా వారికి విద్యానందించిన గురువులందరినీ స్టేజి పైకి ఆహ్వానించి ఘనంగా సత్కరించి, వారికి జ్ఞాపికను అందజేశారు వారి యొక్క ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. కొందరు విద్యార్థులు మాట్లాడుతూ మా గురువులను నేర్పిన సంస్కారాన్ని మేము ఇప్పటికీ పాటిస్తున్నాము చెప్పారు. ఈ పాఠశాలలో చదువుకునే రోజుల్లో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చాలా సంబరపడ్డారు. వారితోని చదువుకుని స్వర్గస్తులైన బాల్యమిత్రులు గుర్తుచేసుకొని ఒక నిమిషం మౌనం పాటించడం నివాళు లర్పించడం జరిగింది. అనంతరం మిత్రులందరికీ కలిసి లంచ్, మధ్యాహ్నం భోజనం చేసుకొని ఒకరినొకరు పలకరించుకుంటూ తిన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన వారు రామకృష్ణ, ఆర్.ప్రవీణ్, పి ప్రవీణ్, మల్లయ్య, అనిత, సరిత, సుమలత, రజనీకాంత్, కుమారస్వామి, శ్రీనివాస్, తోటి మిత్రులందరు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన 2-రోజుల ఇంటర్-కాలేజియేట్ కాన్ఫరెన్స్



హైదరాబాద్, (శుభోదయం న్యూస్):

గత రెండు రోజులగా సిబిఐటి సాంకేతిక సంస్థలో సిబిఐటి మున్ క్లబ్ నిర్వహిస్తున్న ఇంటర్-కాలేజియేట్ కాన్ఫరెన్స్ 2025 జఉత్సాహభరితమైన వాదోపవాదాలు, చర్చలతో సాగిన విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు. ప్రస్తుత జియోపాలిటికల్ మరియు గ్లోబల్ సమస్యలపై సార్ధకమైన చర్చలు జరిపి, రాజనీతీ, సహకార భావనలను ప్రతిబింబించారు. తీవ్ర సంభాషణలు, చర్చల ద్వారా ప్రతినిధులు సృజనాత్మక నిర్ణయాలకు చేరుకున్నారు. ఇది వారి ప్రస్తుత ప్రపంచ పరిణామాలపై అవగాహనతో పాటు, విమర్శనాత్మకంగా, సహకారపూర్వకంగా ఆలోచించే సామర్థ్యాన్ని చాటిచెప్పింది. ఇది సంఘర్షణ పరిష్కారం మరియు గ్లోబల్ గవర్నెన్స్ పై కొత్త కోణాలను వెలికితీసి, ఐక్యరాజ్యసమితి వంటి అకాడమిక్ సిమ్యులేషన్ యొక్క అసలు సారాన్ని ప్రదర్శించారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ షగుఫ్తా పర్వీన్ గారు విజేతలకు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. కాన్ఫరెన్స్ చివరగా 2026 సంవత్సరానికి కొర్ కమిటీ మరియు సెక్రటేరియట్‌ను ప్రకటించారు. ఇన్నేళ్లుగా సిబిఐటి మున్ అత్యుత్తమ ఇంటర్-సిటీ కాలేజియేట్ ప్లాట్‌ఫారమ్‌లలో ఒకటిగా నిలుస్తూ వచ్చింది. ఈ సంవత్సరం ఎడిషన్ మరింత ప్రతిష్టాత్మకంగా నిలిచి, విద్యార్థులలో రాజనీతీ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, అంతర్జాతీయ వ్యవహారాలపై లోతైన అవగాహన పెంపొందించే అకాడమిక్ వేదికగా మరింత బలపడింది.

# అక్కన్నపేట రైతు వేదిక వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 14:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద ఆదివారం నాడు ఉదయం యూరియా కోసం రైతులు బారులు తీరారు. గత పదిహేను రోజులుగా యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులు యూరియా లారీ రావడంతో పెద్ద ఎత్తున తరలివచ్చి క్యూలైన్ కట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఒక్కో రైతుకు ఒక బస్తా మాత్రమే యూరియా అధికారులు పంపిణీ చేస్తున్నారని, అది తమకు ఒక్క ఎకరాకు కూడా అసలు సరిపోదని రైతులు తెలిపారు. యూరియా కొరతతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు పేర్కొన్నారు. రైతులు తమ వరి పంటలు పొట్ట దశకు చేరుకున్నాయని, ఈ దశలో యూరియా వేయకపోతే ఎదుగుదల ఆగిపోయి పంట నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. యూరియా కోసం గత పదిహేను రోజులుగా పడిగాపులు కాస్తున్న ఫలితం లేదని, యూరియా కోసం ఎప్పుడు వస్తుందని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సరిపడా యూరియాను వెంటనే సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.



# మహ్మద్ ప్రవక్త సల్లెవలె వసల్లం జన్మదినాన్ని మిలాద్ - ఉన్ - నబీ సందర్భంగా భారీ ఊరేగింపు

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్ ):స్థానిక గాంధీనగర్ నురాని మదర్సా నుంచి నుండి మహ్మద్ ప్రవక్త సల్లెవలె వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ %-% ఉన్ %-% నబీ పండుగ సందర్భంగా తన్‌జీమ్ అహెలే సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు గోదావరిఖని గాంధీనగర్, కళ్యాణ్‌నగర్, రీగల్ షూ మార్ట్ మీదుగా చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో జరిగిన సమావేశం లో మౌలాన మహ్మద్ నసీర్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ఐకమత్యం, సోదర భావం, ధర్మ మార్గంలో నడవడం, జీవన విధానంపై చేసిన మార్గదర్శనం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తన్‌జీమ్ ప్రధాన కార్యదర్శి షేక్ హాజి అలీ మాట్లాడుతూ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని, ప్రవక్త ఒక్క ముస్లీంలకే కాదు ఆయన ప్రపంచం మొత్తానికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని చెప్పారు. అలాగే తన్‌జీమ్ అధ్యక్షులు






మహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ప్రవక్త అనంత కరుణామయుడని, విశ్వశాంతి నిమిత్తం అల్లాహ్ ప్రవక్తను ఆఖరి ప్రవక్తగా ఎంపిక చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నవారు తన్‌జీమ్ ఉపాధ్యక్షులు, న్యాయవాది ఉమర్, సయ్యద్ హబీబ్, గులాం సాబ్రి, సంయుక్త కార్యదర్శులు గౌస్ బేగ్, కలీం సాబ్రి, నాయకులు నాజీమొద్దీన్, వివిధ మసీదు కమిటీల అధ్యక్షులు షేక్ అలీ, రియాజ్ బేగ్, ముబీన్, సయ్యద్ జానీ, ఖాసీం, లియాఖత్ అలీబేగ్, మీర్ జాకీర్, హుస్సేన్ బాజీ, జానీ ఆర్ట్స్, హుస్సేన్ చిస్తి, సర్వర్ హుస్సేన్, మౌలానా బద్రోద్దీన్, మౌలానా హబీబుల్ రహమాన్, మౌలానా అక్బర్, గౌస్, అస్లాం, ఫుర్ఖాన్, అజ్మత్ బేగ్, సర్దార్, ఆగ్ర తాజ్, మీర్ ఫయాజ్, మొయిన్, ఖాజా హుస్సేన్, ఖాజా గయాసోద్దీన్, మహ్మద్ అఫ్రిద్ చిస్తి, అన్వర్, నిషాంత్, నాజీమ్ పాల్గొన్నారు.



# తోట సమ్మయ్య గారి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన రామగుండం ఏరియా -1 అద్దె వాహనాల యాజమానులు.

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): సింగరేణి భూనిర్వాసితుడు రామగుండం ఏరియా 1 అద్దె వాహన యజమానుల ప్రెసిడెంట్ కీ. శే.తోట సమ్మయ్య ఇటీవల అనారోగ్య కారణాల వల్ల అకాల మరణానికి చింతిస్తు వారి పెద్ద కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులకు రామగుండం ఏరియా-1 ఓనర్స్ అసోసియేషన్ తరపున లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సమ్మయ్య చిత్రపటం దగ్గర నివాళులు అర్పించి లక్ష రూపాయలు చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దెబ్బేట మల్లేష్, తోడేటి సదానందం,మారపెల్లి నవీన్,గౌనె కుమార స్వామి, ఏలువాక సతీష్,కోయడ శంకర్,సుందిళ్ల నాగరాజు,వడ్ల కొండ రాజు,గాదవీన రమేష్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు

# మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న బి జె పి నేతలు

మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు కొండపై వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసు దేవ రావు మరియు ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం స్వామివారి దర్శనానికి వచ్చి పూజల్లో పాల్గొన్నారు. వారికి అర్చకులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమం నిర్వహించి అభిషేకం, అర్చన, హారతులు ఇచ్చారు. వీరిపై స్వామివారి కటాక్షం ఉండాలని దీవించారు. వాసు దేవ రావు మరియుసిరికొండ బలరాం మాట్లాడుతూ హేమాచల నరసింహ స్వామి ఆశీస్సుతో రాష్ట్రంలో శాంతి, అభివృద్ధి కొనసాగాలి. ప్రజల సంక్షేమం కోసం బీజేపీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని. స్వామివారి కటాక్షం మనందరికీ ఆశీర్వాదంగా ఉంటుందని అన్నారు. వారి వెంట మంగపేట



మండల అధ్యక్షుడు రావుల జానకి రావు జిల్లా ఉపాధ్యక్షులు భర్తపురం నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్ , జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు పోదాం రవీందర్, యర్రంగారి వీరన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లి కొండ సాంబయ్య, మండల కార్యదర్శి గుండారపు రోహిత్ కుమార్, మండల ఉపాధ్యక్షురాలు ఎర్రావుల నర్సక్క, జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు, సీనియర్ నాయకడు వెంకటరెడ్డి, గోపాలకృష్ణ, బడే జగన్. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి టిటిఎస్ సచ్ దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో ఘనంగా ఆన్ ది స్పాట్ చిత్రలేఖన పోటీలు





రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): స్థానిక ఎన్టిపిసి టి టీ ఎస్ లో గల సచ్ దేవ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఆన్ ది స్పాట్ చిత్రలేఖన పోటీలు తేదీ 14. 09.2025 ఆదివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ మనీష్ అగర్వాల్ (జిఎం) ఎన్టిపిసి, గౌరవ అతిథులుగా ప్రవీణ్ కె చౌదరి డిప్యూటీ జీఎం, హెచ్ఆర్ ఎన్టిపిసి, మరియు శ్రీమతి స్నేహలత గూయ్ గాంకర్ సీనియర్ మేనేజర్ (హెచ్ఆర్), శ్రీమతి అనుపమ అగర్వాల్, మరియు ఆశిష్ వాంకేడు సీనియర్ మేనేజర్ (టీ ఏ డి) హాజరైనారు. ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్నప్పటి నుండే చిత్రపటాలు మొదలగునవి గీయించే విధంగా ప్రోత్సహించాలి అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కేవలం తమ విద్యార్థులకు కాక రామగుండం పారిశ్రామిక ప్రాంత విద్యార్థులందరికీ చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తూ వారిలో ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపుటకు బహుమతులను అందజేస్తున్నందుకు ప్రిన్సిపల్ జ్ఞాన్ చందు గారిని అభినందించారు. ఏబిసిడి అను నాలుగు విభాగాలలో 1010 మందిపైగా పాల్గొన్న ఈ చిన్నారులకు ప్రశంస పత్రం, గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రిన్సిపల్ జ్ఞాన్ చందు మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పోటుమెరక వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు:

రేపల్లె..

-తిరుమల తిరుపతి దేవస్థానములు ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రేపల్లె మండలం పోటుమెరక గ్రామంలో నిర్మాణం జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రెండవ శనివారం పురస్కరించుకొని శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్న ప్రసాద కార్యక్రమం సత్సంగం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించి సేవించటం వల్ల సకల శుభాలు కలిగి స్వామి వారి కరుణాకటాక్షాలు కలుగుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు రేపల్లె చెంచయ్య, బొల్లిముంత సుందరరామిరెడ్డి శ్రీకృష్ణయ్య, కాగితాల సూర్య, గరికపాటి రాంబాబు, అర్చకులు కట్ట మహేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు యూరియా పంపిణీ

రేపల్లె

నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామంలో రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి విజయరాజు యూరియా బస్తాలుపంపిణీ చేశారు.

# ఆముదాల పల్లి గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ

రేపల్లె

నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి రైతు సేవా కేంద్రంలో శనివారం నిజాంపట్నం జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య రైతులకు యూరియా పంపిణీ చేశారు.రైతులెవరూ ఆందోళన చెందవద్దని, రైతులందరికీ యూరియా అందుతుందని నర్రా సుబ్బయ్య అన్నారుఈ కార్యక్రమంలో టీడీపీ తెలుగు యువత మండల అధ్యక్షుడు పందరబోయున శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు మరక నాగరాజు, కన్నెటీ శ్రీనివాసరావు, వీఏఏ నాగమణి, రైతులు తదితరులు పాల్గొన్నారు...



# గుమ్మడిదలలో విశ్వకర్మ జయంతి వేడుకలకు ఏర్పాట్లు

### సంఘం అధ్యక్షుడు కే. రవీంద్ర చారి

### ముఖ్య అతిథిగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డికి ఆహ్వానం

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్‌లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17న విశ్వకర్మ జయంతి వేడుకలు, యజ్ఞహోమం ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కే. రవీంద్ర చారి మాట్లాడుతూ వేడుకలకు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించినట్లు తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి. లక్ష్మణ్ చారి, సత్యనారాయణ చారి, దామోదర్ చారి, బాలాచారి, రమేష్ చారి, కృష్ణ చారి తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణా రాష్ట్రా ఎస్సిఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యని కలిసిన కర్క నాగరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 14: డాక్టర్.బి.ర్. అంబేద్కర్ తెలంగాణా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణా రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాద పూర్వకంగా కలిసిన గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం (ఎ. ఐ.ఎ.వై.యస్) అధ్యక్షులు కర్క నాగరాజు. తెలంగాణా రాష్ట్రంలో దళితులు ఎదురుకుంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ మెంబెర్ శంకర్,వెంకన్న డాన్ తదితరులు పాల్గొన్నారు.



# చట్ట బద్ధత లేని లంబాడిలను ఎస్టీ జాబితానుండి తొలగించాలి





మంగపేట,మండల రిపోర్టర్- తులసి( శుభోదయం న్యూస్ ):ములుగు జిల్లా మంగపేట మండలంలోని నిమ్మగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంట తిమ్మాపురం గ్రామాలలో చట్టబద్ధతలేని లంబాడీ లను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని పేసా కోఆర్డినేటర్ రామకృష్ణ, గ్రామ పెద్దలు లక్ష్మినారాయణ,కేశవరావు ఆధ్వర్యంలో గ్రామంలో బారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ మద్దెల అంజయ్య, మాట్లాడుతూ 1976 వ సంవత్సరంలో అక్రమ పద్ధతిలో ఎస్టీ జాబితాలో చేర్చబడిన లంబాడీలు 1950 నుండి ఎస్టీ జాబితాలో ఉన్నటువంటి తొమ్మిది తెగల హక్కులను ఉపాధిని ఉద్యోగ అవకాశాలను కొల్లగొట్టుతున్నారని తెలియపరిచినారు. 149 జీవో ద్వారా రాజ్యాంగ బద్ధంగానే ఇతర రాష్ట్రాలనుండి తెలంగాణ ప్రాంతానికి వలస వచ్చామనీ చెప్పుకొని అత్యంత మేధావి వర్గము అయిన లంబాడీలు జీవోలు అనేటివి చట్టాలు శాసనాలు కావని అర్థం చేసుకోవాలని హెచ్చరించినారు. సుప్రీంకోర్టులో కేసు వేసిన ఆదివాసి ప్రతినిధులు సోయం.బాబురావు తెల్లం వెంకట్రావు జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు అంటూ మూడు గ్రామాల ప్రజలు లంబాడీలను హెచ్చరిస్తూ బారి ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో గ్రామ పెద్దలు మహిళలు, యువకులు, పిల్లలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## క్షేత్రస్థాయి నుండి పార్టీని కాపాడేది కేఎస్ఎస్ సభ్యులే - ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర.

వెలిగండ్ల,
శనివారం వెలిగండ్ల లోని పార్టీ కార్యాలయం నందుగల ఆవరణలో నూతన మండల పార్టీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసినటువంటి మొట్టమొదటి సమావేశానికి ముఖ్యఅతిథిగా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ మన కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరవ్వటం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు పేదల పాలిటి దేవుడు మాజీ ముఖ్యమంత్రి 9 నెలల్లోనే పార్టీని స్థాపించి రికార్డ్ సృష్టించిప్రపంచ నలుమూలల తెలుగుదేశం పార్టీని ప్రతి తెలుగు వాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పార్టీ నిర్మాణాన్ని ఏర్పాటు చేసినటువంటి మహనీయుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన పుటినుంచి ఈరోజు వరకు గ్రామాల్లో ఉంటున్నటువంటి కుటుంబ సాధికార సభ్యులు క్షేత్రస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీకి మూల స్తంభాలుగా ఉంటూ అహర్నిశలు పార్టీ కోసం కష్టపడుతూ పార్టీని విజయ పథాన తీసుకువెళ్లటం జరుగుతుందని అన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎలక్షన్లలో వెలిగండ్ల మండలంలోపార్టీకి మంచి మెజార్టీ వచ్చే విధంగా మీరంతా కృషి చేయాలని సూచించారు. అలాగే మన ప్రియతమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలుపరిచి రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి మేలు కలిగే విధంగా చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు చేస్తున్న మేలును జీర్ణించుకోలేకపోతున్న వైసీపీ శ్రేణులు పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలను కే ఎస్ ఎస్ సభ్యులు సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో తిప్పి కొట్టాలన్నారు. తదుపరి ఎమ్మెల్యే ఉగ్ర నిర్మాణం దశలు పూర్తయి ప్రారంభానికి సిద్ధమైనటువంటి గన్నవరం బ్రిడ్జిని పరిశీలించి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైనటువంటి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డిని, పార్టీ శ్రేణుల మధ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి,రాష్ట్ర పార్టీ కార్యదర్శులు దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, గోనా ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి గవదకట్ల హరికృష్ణ,మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు యద్దనపూడి సాల్మన్ రాజు, బొప్పరాజు లక్ష్మీనారాయణ, కనిగిరి నియోజకవర్గం బీసీ సెల్




అధ్యక్షులు కసునూరి మౌలాలి, ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కొండు విజయ భాస్కర్ రెడ్డి, పెద్దిరెడ్డి, ఏరువచెంచిరెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, మహిళలు, మండలంలోని గ్రామ పార్టీల అధ్యక్షులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ లో 95 కేసులు పరిష్కారం

కందుకూరు,



కందుకూరులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 7, అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో 81, మొత్తం 95 సివిల్ మరియు క్రిమినల్ కేసులు కక్షిదారులు పరిష్కారం చేసుకున్నట్లు కందుకూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వలేటి శ్రీధర్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి యం శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ లోకాదలత్ రాజీ చేసుకోవడానికి కక్షిదారులకు ఒక సువర్ణ అవకాశమని తెలిపారు. ఈ లోకదాలత్ వలన కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి శ్రీధర్ నాయుడు, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ బెజవాడ కృష్ణయ్య చౌదరి, న్యాయవాదులు, సాంబశివరావు, సిహెచ్ హరికృష్ణ మస్తాన్ వలి, మామిళ్ళపల్లి మల్లికార్జున, శంషుద్దీన్, లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు




కందుకూరు,
కందుకూరు మండలం పలుకూరు పంచాయతీ పరిధిలోని పంటవారిపాలెం గ్రామానికి చెందిన నలదల నరసింహారావు కుమార్తె రాధ ఇటీవల మరణించారు. వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై, రాధ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు






వలేటివారిపాలెం మండలంలోని వలేటివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ (వడ్డెపాలెం)లో శనివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది.
గ్రామస్తుల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.
ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నిర్వాహకులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు.
అనంతరం ఆయన స్వామివార్ల కళ్యాణ వేడుకను భక్తిశ్రద్ధలతో తిలకించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.
ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ సీతారాముల దివ్య ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడటమే కాకుండా, ప్రజలలో ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, వలేటి మధు కాకుమాని ఆంజనేయులు కాకుమాని హర్ష, గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, గుత్తా కొండయ్య వలేటి నరసింహం పరిటాల భాస్కర్ మన్నం మాధవరావు వలేటి వెంగళరావుపరిటాల శివ పోతురాజు సురేష్ గుత్తా వినోద్ బత్తుల సుబ్బారావు కందుల వెంకటేశ్వర్లు, బందారు కొండయ్య, చల్లా లక్ష్మయ్య, కందుల రవీంద్ర, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఇర్ల మాల్యాద్రి ప్రసాదు రాంబాబు వెంకటరావు ప్రగడ శ్రీనివాసులు ప్రగడ మోహన్ రావు పిల్లి రామచంద్రారెడ్డి శనివారపు మాల్యాద్రి రెడ్డి మన్నం కృష్ణ మరియు ఇతర ముఖ్య నాయకులు, మహిళలు పాల్గొన్నారు..

## ఏఎంసి డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి తల్లి ఆదిలక్ష్మి భౌతికయాన్ని సందర్శించిన డాక్టర్ ముక్కు. ఉగ్ర నరసింహారెడ్డి

హనుమంతునిపాడు
: మొరవారి పల్లి గ్రామంలో కనిగిరి ఏఎంసీ డైరెక్టర్ గాయం కృష్ణారెడ్డి తల్లి అనారోగ్యంతోమృతి చెందారు. విషయం తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మరియుమండల తెలుగుదేశం నాయకులు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సింగిల్విండో అధ్యక్షులు కుందురు నారాయణరెడ్డి ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి మురహరి నర్సయ్య. గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిరెడ్డి వీరనారాయణరెడ్డి. కత్తి తిరుపాలు. కాటేపల్లి ఆవులయ్య. అంకిరెడ్డి. పొనుగోటి వెంకటరామిరెడ్డి. వెన్న వెంకట్ రెడ్డి. ఎర్రం రెడ్డి రాములు . గంట ఆదినారాయణ రెడ్డి. ఎస్ కే షఫీ రా.ఎర్రంరెడ్డితిరుపతిరెడ్డి.తదితరులు పాల్గొని నివాళులు అర్పిచారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ కార్యక్రమం

వలేటివారిపాలెం
కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా సీనియర్ అడ్వకేట్ మరియు యూనిట్ ఇంచార్జ్ పెగడ శ్రీనివాసులు ఆధ్వర్యంలో వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం మరియు రామచంద్రాపురం గ్రామం లో గల అంబటి నాగిరెడ్డి మరియు పెగడ కొండమ్మ అనువారులకు లక్ష 30 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకులు పెగడ మోహన్ కుమార్ రామచంద్రాపురం గ్రామ నాయకులు సిరిగిరి కొండారెడ్డి పాల్గొన్నారు




# ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి.

### - వేగంగా నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇన్చార్జ్ సిఐ కి గ్రామస్తుల ఫిర్యాదు.

కడియం
కడియం మండలం మురమండ గ్రామం శివాలయం వద్ద రోడ్డు మీద వెళుతున్న ఉలుసు నారాయణరావు అనే సుమారు 65 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తిని శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటన చూసిన గ్రామస్థులు కడియం పోలీసులకు సమాచారాన్ని తెలియజేశారు. ముక్కు నుండి తల నుండి అధిక రక్తస్రావం అవ్వడంతో బాధితుడిని అంబులెన్సులో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనం నడుపుతున్న మందపల్లి నరేంద్ర (21) ను అదుపులోకి తీసుకుని ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడియం మహిళా ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ ఘటనతో భయభ్రాంతులకు గురైన మురమండ గ్రామస్తులు భారీ సంఖ్యలో కడియం పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. గ్రామంలో యువకులు మోటార్ వాహనాలను అత్యంత వేగంగా నడుపుతూ గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రజలు రోడ్లపై తిరగడానికి ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని తిరగాల్సి వస్తుందని, స్థానిక హైస్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారని పోలీస్ లకు తెలిపారు. విద్యార్థినీలు చదువులు ముగించుకుని ఇళ్లకు చేరే సమయంలో కొంతమంది యువకులు బైకులతో నానా హంగామా చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. వేగంగా నడిపే వాహనదారులపై తగు చర్యలు చేపట్టి, గ్రామంలో ప్రశాంతత నెలకొల్పాలని కోరుతూ కడియం ఇన్చార్జి సిఐ నాగేశ్వరావు కు ఫిర్యాదు అందజేశారు.




## ఎంఎల్ఏ గోరంట్ల దృష్టికి దుళ్ల సమస్యలు.. సర్పంచ్ పట్టియ్య.

కడియం మండలం లోని
దుళ్ల గ్రామంలో అపరిష్కృతంగా ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకువెళ్ళినట్లు గ్రామ సర్పంచ్ కొండపల్లి పట్టియ్య తెలిపారు. శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంతో పాటు, గతంలో కూడా పలుమార్లు ఎమ్మెల్యేతో గ్రామానికి సంబంధించి పలు సమస్యలపై మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీసీ కాలనీలో ఇళ్లమీద నుంచి ఉన్న 11 కెవి విద్యుత్తు లైను తొలగించాలని, అలాగే ఎస్సీ పేటలో మండల నిధులతో నిర్మించిన డ్రైనేజ్ కి సంబంధించి అవుట్లెట్ సమస్య కారణంగా రోడ్డుమీద నీరు నిల్వ ఉండి, దోమలు వ్యాప్తి చెందడంతో, ఎస్సీపేట వాసులు పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్నో ఏళ్ల నుంచి ఎర్ర కాలనీ ప్రజలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అసంపూర్తి నిర్మాణం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ మధ్య కాలంలో ఆధునిక టెక్నాలజీతో వస్తున్న మ్యాజిక్ డ్రైన్ వేసినట్లయితే సమస్య కొంత పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యేతో చెప్పినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే గోరంట్ల సానుకూలంగా స్పందించారని, సమస్యలను పరిశీలించి, ఎస్టిమేట్లు తయారు చేయవలసిందిగా అధికారులను ఆదేశించినట్లు, త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సర్పంచ్ పట్టియ్య తెలిపారు.



# అన్నదాత "మధు"కు ప్రజా సేవా రత్న పురస్కారం

కావలి,
కావలి పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యులు అన్నదాత ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ వారి మధు వృద్ధాశ్రమం నిర్వాహకులు దామ మధుసూదన రావు కి శనివారం చిలకలూరిపేట లోని కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్ మెడికల్ అసోసియేషన్ లో అరుదైన గౌరవం దక్కింది. పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జయ జయ సాయిట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజి చేతులమీదుగా ఉత్తమ జాతీయ ప్రజా సేవా రత్న అవార్డు ప్రదానం చేయటం జరిగింది.ఈ సందర్భంగా దామ మధుసూదన్ రావు మాట్లాడుతూ జాతీయ స్థాయి పురస్కారం లభించి నందుకు సంతోషంగా ఉందని,గతంలో ఎన్నో అవార్డులు వచ్చాయి కానీ ఈరోజు తీసుకున్న అవార్డుకి ఒక ప్రత్యేకత ఉన్నదని అన్నారు. మధు వృద్ధాశ్రమం స్థాపించిన తరువాత మొదటి పురస్కారం అని పేర్కొన్నారు.మధు వృద్ధాశ్రమం లోని వారికి,సమాజ సేవలో మరింత బాధ్యతగా పనిచేసి ఎక్కువ మంది అభాగ్యులకు ఆశ్రయం కల్పిస్తానని తెలిపారు.



# ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా

## -ఋ ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ రాజా బాబు స్పష్టికరణ





ఒంగోలు,
ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు,ఇతర ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అన్ని వేళలా తగిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ పి. రాజా బాబు చెప్పారు. ప్రకాశం జిల్లా 39వ కలెక్టరుగా శనివారం ఉదయం ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఎన్.ఎస్.పీ. గెస్ట్ హౌస్ కు వచ్చిన కలెక్టరుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డీఆర్వో బి. చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, కనిగిరి ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయమైన ' ప్రకాశం భవననం' వద్దకు ఆయనను తోడుకొని రాగా, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దల ఆశీర్వచనాల మధ్య జిల్లా కలెక్టరుగా రాజా బాబు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితర పెద్దల దిశానిర్దేశం మేరకు జిల్లాలో అన్ని స్థాయిలలో ఉన్న ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయడమే కాకుండా పొలిటికల్ గవర్నెన్స్ పై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన చెప్పారు. నేటి కంప్యూటర్ కాలంలో పరిష్కారం కాని సమస్య అంటూ ఏదీ ఉండదని, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ నిభందనలు అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానని రాజా బాబు స్పష్టం చేశారు. నగరాలు, పట్టణాలు, పల్లె సీమలు అనే తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వెలుగొండ ప్రాజెక్టుతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై తాను ప్రత్యేకంగా దృష్టి సారించి ఉమ్మడి కూటమి ప్రభుత్వ పెద్దల సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.అనంతరం పలువురు జిల్లాస్థాయి అధికారులు,ఉద్యోగులు కలెక్టర్ ను కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకాశం జిల్లాకు చెందిన పలు శాఖల ఉద్యోగులు కలెక్టర్ రాజ బాబును కలిసిన అనంతరం ఆయనకు కళాశాల మిత్రుడు, ఆంధ్ర యూనివర్సిటీ నందు సీనియర్ రూమ్ మేట్,స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో ఎన్.ఎస్. ఎస్. కో ఆర్డినేటర్ గా పని చేస్తున్న డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ నూతన కలెక్టర్ పి.రాజా బాబు ను కలెక్టర్ ఛాంబర్ లో గౌరవ పూర్వకంగా కలుసుకొని ప్రత్యేకంగా బొకేను అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారిద్దరూ కాసేపు ఆంధ్రా యూనివర్సిటీ క్యాంపస్ కళాశాలలో చదివిన కాలం నాటి రోజుల్లో చిర స్మృతులను గుర్తుకు తెచ్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన అనంతరం డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ సోదరుడు రాజా బాబు చిన్నతనం నుంచి మంచి వ్యక్తిత్వం, సాధించాలనే పట్టుదల, ప్రజలకు ఏదైనా సేవ చేయాలనే ఆలోచన కలిగిన మంచి మనసున్న వ్యక్తిత్వం కలిగినవారని ఆయన పేర్కొన్నారు. సామాజిక స్పృహ, పేద ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన వ్యక్తిగా రాజాబాబు వెనుక బడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు కలెక్టర్ గా రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పలువురు ఉమ్మడి కూటమి నేతలు కూడా జిల్లా కలెక్టర్ రాజాబాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు

# అపదలో ఉన్న ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ - ఎమ్మెల్యే ఇంటూరి

### - 31 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత







కందుకూరు,
అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులను భరించలేని పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.శనివారం ఉదయం కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా 53 మంది లబ్ధిదారులకు 31 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని వ్యాధులకు చికిత్స చేయించుకునే పేదలకు సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయాన్ని అందజేస్తోందని తెలిపారు.గత ప్రభుత్వంలో వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాంటి సహాయం పేదలకు అందలేదని విమర్శించారు.

గుడ్లూరు మండలంలో 6 మంది లబ్ధిదారులకు -4.22 లక్షలు,

ఉలవపాడు మండలంలో 5 మంది లబ్ధిదారులకు -4.50 లక్షలు,

లింగసముద్రం మండలంలో 13 మంది లబ్ధిదారులకు -5.04 లక్షలు,కందుకూరు మండలంలో 5 మంది లబ్ధిదారులకు ?4.17 లక్షలు,కందుకూరు పట్టణంలో 6 మంది లబ్ధిదారులకు ?5.70, వలేటివారిపాలెం మండలంలో 12 మంది లబ్ధిదారులకు? 7.60 లక్షల రూపాయల చెక్కులను అందజేశారు.లబ్ధిదారులు మాట్లాడుతూ తమ వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి మరియు యువ నాయకులు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు, పూరిమెట్ల గురునాథం, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, తల్లపనేని రవీంద్ర తదితర నాయకులు పాల్గొన్నారు....

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ని మర్యాద పూర్వకంగా కలిసిన డైరెక్టర్ దేవళ్ళ భాస్కర్ రావు





గుంటూరు,
పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొనసాగేలా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనలతో కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా ఆ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావుని గుంటూరులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు . ముందుగా ఇరువురు కూడా వడ్డెర జాతి జాగృతి నాయకులు ఓబన్న చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించారు.ఈసందర్భంగా చైర్మన్ ఈశ్వర్ రావుతో వడ్డెర జాతి అభ్యున్నతికి సంక్షేమానికి అవసరమైన సమాలోచనలు జరిపారు. చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు స్పందిస్తూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెర జాతికి ఎలాంటి సంక్షేమం కొనసాగించాలో తనకు సంపూర్ణ అవగాహన ఉంది. రాష్ట్రంలో ప్రతి వడ్డెర కుటుంబం గురించి ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది. అతిత్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వారి సమస్యలకు పరిష్కారం దిశగా నా వంతు కృషి చేస్తానని ఈశ్వర్ రావు హామీ ఇచ్చారు.అందుకు మా వంతు కృషి కూడా ఉంటుంది అని భాస్కర్ రావు చెప్పారు. భాస్కర రావు వెంట జనసేన జిల్లా నాయకులు కొణిదెన శ్రీనివాసరావు, మూలగిరి శ్రీనివాసులు తదితరులున్నారు

# వైసీపీ కందుకూరు ఇన్చార్జి సంస్కారవంతంగా మాట్లాడాలి

### - బట్ట కాల్చి నెత్తినేస్తే చూస్తూ ఊరుకోం- అర్ధరహిత ఆరోపణలు తగవు

### - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, :
వైసిపి కందుకూరు ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ అర్ధరహితంగా, సంస్కారహీనంగా మాట్లాడడం సబబు కాదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.శనివారం ఉదయం ఆయన తన కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, అర్ధరహిత ఆరోపణలు చేయడం బుర్రాకు ఏమాత్రం తగద న్నారు. బట్ట కాల్చి నెత్తిన వేసే చర్యలు మానుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి హితవు పలికారుకనిగిరిలో మీ నిర్వాకం గురించి చెప్పాలంటే,నాకు సంస్కారం అడ్డువస్తుందని ఆయన ముక్తసరిగా మాట్లాడారు.

నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక విమానాలలో ఆంధ్రప్రదేశ్ కు తరలించిన మంత్రి లోకేష్ చర్యలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాట్మండులో జరుగుతున్న విపరీత పరిణామాలను దృష్టిలో ఉంచుకుని అక్కడి తెలుగువారిని వెనువెంటనే ప్రత్యేక విమానాలలో స్వరాష్ట్రానికి రప్పించిన మంత్రి లోకేష్ అభినందనీయుడన్నారు. అనంతపురంలో భారీ బహిరంగ సభ ఉన్నప్పటికీ దాన్ని ప్రక్కన పెట్టి నేపాల్ లో ఆపదలో ఉన్న తెలుగువారిని ఆదుకోవడమే తన ప్రధమ ప్రాధమ్యంగా లోకేష్ క్రియాశీలకంగా పని చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రుల కష్టసుఖాల్లో వెన్నంటి ఉండే పార్టీ అని ఎమ్మెల్యే ఇంటూరి తెలియజేశారు. జగన్ ఈ పనిని సైతం ఎగతాళి చేయడం సిగ్గుచేట న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 1. 63 కోట్ల మందికి ఒక్కో కుటుంబానికి 25. లక్షల చొప్పున ఆరోగ్య భీమా తీసుకురావడం దేశ చరిత్రలోనే




అద్వితీయ ఘట్టంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుగారు అభివర్ణించారు.

పేదల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకున్న అభిమానానికి ఇది నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి అన్ని విధాల సహకరిస్తుందని ఆయన కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు. కందుకూరునియోజకవర్గంలో 15. నెలల కాలంలో 620. మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయించడం జరిగిందన్నారు.

వైకాపా రైతు పోరుబాట పేరిట రైతులను వంచించడం సమంజసం కాదన్నారు. నాడు జగన్ వరి రైతులకు ఇవ్వాల్సిన 1600 కోట్లు ఎగనామం పెట్టారని ఆయన దుయ్యబట్టారు. యూరియా కొరత అనేది వైకాపా అబూత కల్పన న్నారు.నల్ల బర్లి పొగాకు రైతులను తమ ప్రభుత్వం సత్వరమే ఆదుకుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతి అని, రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమంగా ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాద వృత్తికి వన్నెతెచ్చిన పిపి రావు



కావలి,
సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రాజ్యాంగ నిపుణులు పద్మభూషణ్ పిపి రావు న్యాయవాద వృత్తికి వన్నెతెచ్చినారని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి పేర్కొన్నారు .పావని పరమేశ్వరరావు 8 వర్ధంతి సందర్భంగా మాలకొండరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా మొగిలిచర్ల గ్రామంలో జన్మించి నెల్లూరు విఆర్సి కాలేజీలో ఉన్నత విద్యను అభ్యసించి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రం చదివి సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిగా అనేక చరిత్రత్వమైన కేసులు వాదించి న్యాయవాద వృత్తికి వన్నెతెచ్చినారు. అలాగే భారత ప్రభుత్వం గతంలో పద్మభూషణ్ అవార్డును అలాగే జాతీయస్థాయి లో లోక్పాల్ మెంబరుగా ఆయననునియమించినారని తెలిపినారు. వారు న్యాయవ్యవస్థకు మంచి పేరు తెచ్చిన్యాయవాదులకు ఆదర్శప్రాయంగా నిలిచి రాజ్యాంగ నిపుణులుగా దేశంలో న్యాయ శాస్త్రం పై అనేక పుస్తకాలు రచించినారు. గ్రామీణ జీవితం నుంచిన్యాయవాద వృత్తిలో అంచలంచెలుగా ఎదిగినారు, వారిని యువన్యాయవాదులు ఆదర్శంగా తీసుకుని న్యాయవాద వృత్తికి వన్నె తేవాలని కోరినారు. ఆయన జాతీయస్థాయిలో తెలుగువారికి గౌరవం తెచ్చిన వారిని తెలిపినారు.జీవితాన్ని మేధస్సుని విద్యార్థులు యువత అవగాహన చేసుకుని న్యాయ శాస్త్రాన్ని అభ్యసించి న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించి న్యాయవ్యవస్థకు వన్నె తేవాలని కోరినారు.

# "తామెళ్ళ" సేవలు అభినందనీయం.



కడియం
మండల కేంద్రమైనకడియం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త తామెళ్ళ వెంకటేశ్వరరావు చేస్తున్న మానవతా సేవలు అభినందనీయమని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాసరావు, ఆదిమూలం సాయిబాబా, కళ్యాణం సూరిబాబు, కొత్తూరి బాల నాగేశ్వరరావు తదితరులు పేర్కొన్నారు.వెంకటేశ్వరరావు తండ్రి దివంగత బాపిరాజు ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం సంస్కరణ సభ జరిగింది. ఈ సందర్భంగావెంకటేశ్వరరావు 25 మంది పారిశుధ్య కార్మికులకు భోజనాలు పెట్టి వస్త్ర దానం చేశారు. తమ నాన్న పేరిట మంచి పనిచేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్టు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కృష్ణ, చిలుకూరి నాగేశ్వరరావు, అన్నం దేవుల చినబాబు, తామెళ్ళ బాబురావు తదితరులు పాల్గొన్నారు



**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంలో కలసి తన కుమార్తె వివాహానికి ఆహ్వానించిన ఎన్ పి జయప్రకాష్ నాయుడు.**

బంగారుపాళ్యం

చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎన్ పీ జయప్రకాష్ నాయుడు కుమార్తె వివాహానికి విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో నారా చంద్రబాబు నాయుడు ను కలిసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మండల అధ్యక్షులు ధరణీ ప్రసాద్, క్లస్టర్ ఇన్చార్జి మోహన్ నాయుడు, ప్రవీణ్ లు కలవడం జరిగింది



## మడమనూరు కి చెందిన ఇద్దరు నాట్యా చారిణిలకు.... కందల సుస్మిత పృద్వి పూర్ణిమ కి అవార్డులు

మనుబోలు.,



శ్రీ కృష్ణ దేవరాయ కళాధర్బార్ రంగస్థలి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో 35వ వార్షిక స్వర్ణోత్సవాల నృత్య కళా ఉత్సవాలలో మడమనూరు చెందిన శ్రీ సిద్ధేంద్ర యోగి కళాక్షేత్రం నాట్యాచారిణి పృధ్వి పూర్ణిమ శ్రీ, మడమనూరు గ్రామానికి చెందిన శ్రీ సిద్ది విశ్వనాథ కూచిపూడి కళాక్షేత్రం నాట్యాచారిని కందల సుస్మిత వీరిద్దరూ కూచిపూడి నృత్యాన్ని అద్భుతంగా ప్రదర్శించి అవార్డును దక్కించుకున్నారు.టీటీడీ మ్యూజిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఉమ ముద్దు బాల ఎస్వీ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి రాష్ట్ర యాదవ సంఘం నాయకులు నరసింహ యాదవ్ టీటీడీ డిప్యూటీ చైర్మన్ ఆర్ సి మునికృష్ణ ఆంధ్ర భాషా పండితులు దేవరకొండ శ్రీనివాస్ వెంకటరమణ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ నరేష్ యాదవ్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.



## కలర్ షైన్ పరిశ్రమలో ప్రమాదం.

**టెక్నీషియన్ దుర్మరణం. పదిమంది కార్మికులకు గాయాలు.**

మనుబోలు. 13.9.2025.( ) తిరుపతి జిల్లా గూడూరు రూరల్ పరిధిలోని కలర్ షైన్ పరిశ్రమలో శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఉత్తరప్రదేశ్ కి చెందిన టెక్నేషియన్ ఆదిత్య ధర్మరణం చెందాడు. మరో పదిమంది గాయపడ్డట్టు రూరల్ పోలీసులు తెలిపారు. ఆక్సిజన్ లీకేజీని పరిశీలిస్తుండగా ఒక్కసారిగా టెక్నిషియన్ బాయిలర్లో పడి చనిపోయినట్లు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకునేందుకు పరిశ్రమ వద్దకు వెళ్లిన మీడియా ప్రతినిధులను నిర్వాహకులు అడ్డుకున్నారు. దీంతో ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ప్రతినిధులు గేటు ముందు నిరసన ఆందోళన చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి మీడియా ప్రతినిధులకు సద్ది చెప్పి పరిశ్రమలోకి వెళ్లి సమాచారం రాబట్టారు.

# బి ఫార్మసీ విద్యార్థిని దారుణ హత్య.

**- స్నేహితుడే హంతకుడు.- నెల్లూరులో సంచలనం..**





మనుబోలు. ) నెల్లూరు నగరంలో బీఫార్మసీ విద్యార్థిని మైదిలి ప్రియా దారుణ హత్యకు గురి అయింది. స్నేహితుడే కత్తితో పొడిచి చంపి పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు సమాచారం. ఈ హత్యపై నగర డి.ఎస్.పి సింధు ప్రియా శనివారం మీడియాకు వివరాలు చెప్పారు. హంతకుడు నిఖిల్ మృతురాలుమైదిలి స్నేహితులని చెప్పింది. తన స్నేహితుడు నిఖిల్ వేరే అమ్మాయితో చనువుగా ఉన్నాడని శుక్రవారం సాయంత్రం ఆమె రూమ్ కి వెళ్లి నిలదీసి గొడవ పడింది. దీంతో మాట పెరిగి ఆ సమయములో నిఖిల్ తన స్నేహితురాలను కత్తితో పొడిచిహత్య చెసాడని డిఎస్పి తెలిపారు.నెల్లూరు నగరంలోని దర్గామిట్ట పోలీస్ స్టేషన్లోనిఖిల్ లొంగిపోయాడని చెప్పింది. తీవ్రంగా గాయపడ్డ మైదిలి ప్రియ అపార్మక స్థితిలో పడిపోయి ఉండడం చూసిచని పోయినట్టు తెలుసుకొని తాము మృత దేహం స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం తరలించినట్లు డిఎస్పీ తెలిపారు. విచారణ చేపట్టామని తెలిపింది. ఈ హత్యలో రౌడీల ప్రమేయం ఉన్నట్లు వస్తున్న వదంతలను ఆమె ఖండించారు. ఇది కేవలం వాళ్ళ మధ్య ఉన్న స్నేహంతో ఆవేశంగా జరిగిన హత్యని చెప్పింది. ఈ కేసును పూర్తిగా విచారించి నిఖిల్ ని అరెస్టు చేసి జైలుకు పంపుతామని హత్యకు దారి తీసిన కారణాలను చెబుతామని డిఎస్పి సింధు ప్రియా వివరించారు. మైధిలి ప్రియా కళ్ళను నేత్రదానం చేసినట్లు సమాచారం. మైధిలి ప్రియ హత్యతో నెల్లూరు ఉలిక్కిపడింది. నెల్లూరు నగరం రౌడీషీటర్లసంచారం. అలాగె హత్యలకు నిలయంగా మారిందని నగరవాసులు భయపడుతున్నారు.రోజు ఏదో ఒక మూల హత్య జరగడం సర్వసాధారణంగా మారింది. ఇప్పుడు బీఫార్మసీ విద్యార్థిని మైధిలి ప్రియ దారుణ హత్య జరగడం విద్యార్థుల్లో భయాందోళన మొదలయ్యాయి. మైధిలి ప్రియ మృతితో వారి కుటుంబ సభ్యులు కన్నీరు పర్యంతరమయ్యారు. మైధిలిప్రియా స్నేహితులు. కాలేజీలో విషాదఛాయలు అలుము కునుకున్నాయి. ఈనెల ఆరో తేదీ ఆమె బర్త్డే జరిగింది. బెంగళూరులో మూడో తేదీ ఉద్యోగం సంపాదించుకుంది. ఇంతలోనే స్నేహితుడు రాక్షసుడు రూపమెత్తి నిఖిల్ బలి తీసుకోవడం దారుణమని పలువురు వాపోయారు. హంతకుడు నిఖిల్ ని అరెస్ట్ చేసి కఠిన శిక్ష వేయాలని పలువురు మహిళలు పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఫారెస్ట్ అధికారులు కైలాసకోన అభివృద్ధిని అడ్డుకోవడం దారుణం

**- మరుగుదొడ్ల నిర్మాణం అడ్డుకోవడం పై సిపిఎం నిరసన**

**- సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు**

నారాయణవనం ) ప్రసిద్ధి పర్యాటక కేంద్రమైన కైలాసకోన అభివృద్ధిని, భక్తుల సౌకర్యం నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం దారుణమని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు అన్నారు. శనివారం ప్రసిద్ధి చెందిన కైలాసనాథ కోన ను సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి గ్రామస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంత కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రమైన శ్రీ కామాక్షంబిక సమేత కైలాసనాదస్వామి



వారిని దర్శనార్థం తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండే కాకుండావివిధ ప్రాంతాల నుండి కైలాసనాధకోన కు వస్తూ ఉంటారని ప్రకృతి సిద్ధమైన జలపాతం లో స్నానాలు ఆచరించడానికి వస్తూ ఉంటారని అలాంటి భక్తులకు మరుగుదొడ్డి నిర్మాణం ప్రభుత్వ అధికారులు చేపట్టడాన్ని ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు వివిధ ఆశ్రమాల పేరుతో ఆక్రమించుకున్న భూములను, ప్రైవేటు, భూస్వాములు ఆక్రమించుకున్న భూములు ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కైలాసనాధ స్వామి వారికి సంబంధించిన భూములను ఫారెస్ట్ భూములని అడ్డుకోవడం పై జిల్లా రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని కైలాస నాదకోన అభివృద్ధికి సహకరించాలని కోరారు. యాత్రికుల సౌకర్యార్థం నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బుచ్చిరెడ్డిపాళెం మండలం ఆర్ఆర్ నగర్ ముంబై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం,..

ఆటో డ్రైవర్ మృతి



మనుబోలు. నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చి మండలం ఆర్ ఆర్ నగర్ వద్ద ప్రధాన రహదారి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఆటో నిలిపి కూల్ డ్రింక్ తాగి అనంతరం వెనక చూసుకోకుండా ఒక్కసారిగా ఆటోను రోడ్డు పైకి రానిచ్చి నెల్లూరు వైపు కు యు టర్న్ తీసుకోవడంతో నెల్లూరు నుండి వస్తున్న లారీ వెనుక వస్తున్న బస్సు కు సైడ్ ఇవ్వడంతో లారీని క్రాస్ చేసిన బద్వేలు వెళ్లే బస్సు ఆటోను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి,ఆటోలో ప్రయాణిస్తున్న ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా మరో వ్యక్తికి సల్ప గాయాలు,సమాచారం అందుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్సై సంతోష్ రెడ్డి ,ఆటో డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు అనుమానిస్తున్న పోలీసులు,ఆటో డ్రైవర్ మృతమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేస్తున్న పోలీసులు,ప్రమాద సమయంలో బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం,బస్సులో ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు..

# టిడిపికార్యకర్తల సంక్షేమమే పార్టీ సంక్షేమం

**- సత్యవేడు నియోజకవర్గం టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి**

**- వెత్తలతడుకు పంచాయతీలో వైకాపా నుండి 50 కుటుంబాలు టిడిపిలో చేరిక**

నారాయణవనం సెప్టెంబర్13( టిడిపికార్యకర్తల సంక్షేమమే పార్టీ సంక్షేమం అని సత్యవేడు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి అన్నారు.తిరుపతి జిల్లా నారాయణవనం మండలం వెత్తలతడుకు గ్రామపంచాయతీ నుండి వైసిపి పార్టీకి చెందిన 50 కుటుంబాలు శనివారం సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరారు. వీరిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందని. చంద్రబాబు నాయుడు గారి సుపరిపాలన సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు, నాయకులకి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా నన్ను కలిసి సమస్యను చెబితే వెంటనే పరిష్కారస్తామని హామీ ఇచ్చారు. వెతల్తడుకు గ్రామంలో ఏ.ఏ.డబ్ల్యూ దళితులకు సంబంధించిన భూమి 100 ఎకరాలు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వాళ్లు అడ్డుకుంటున్నారని శంకర్ రెడ్డి కి దళితులు వివరించారు. వెంటనే ఆయన స్పందిస్తూ సంబంధించిన రికార్డులను పరిశీలించి నేను కలెక్టర్ తో మాట్లాడతానని, జిల్లా ఇన్చార్జి రెవెన్యూ మినిస్టర్ అనగాని సత్యప్రసాద్ తో చర్చించి సమస్యకు పరిష్కారం చూపుతానని, అవసరమైతే ఫారెస్ట్ మినిస్టర్ పవన్ కళ్యాణ్ తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చారు. మీ అందరికీ పట్టాలు ఇచ్చి కరెంట్ సర్వీసులను, బోరు మోటర్లను వేయించి వ్యవసాయం



చేసే విధంగా ఏర్పాటు చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. దళితులు ఆనందం వ్యక్తపరుస్తూ ఆయనకు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు మాజీ ఎమ్మెల్యే హెచ్. హేమలత, మండల పార్టీ అధ్యక్షులు గిరిబాబు, సింగల్ విండో చైర్మన్ తిరుపతి షణ్ముగం



మరియు డైరెక్టర్లు ఎన్. పొన్నుస్వామి యాదవ్, కిలారి విజయకుమార్ ఇతర మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేశారు.



## పొలంలో ట్రాన్స్ఫార్మర్ లో రాగి వైరు చోరీ.

- ట్రాన్స్కో. ఏ. ఈ.అనిల్ కుమార్ ఫిర్యాదు..

మనుబోలు.

మనుబోలు పడమర డొంకలోని నూతన పాటి పార్థసారథి రెడ్డి పొలంలోని 16 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పగలగొట్టి అందులోని రాగి తీగను దొంగతనం చేసినట్లుగా ట్రాన్స్కో ఏ ఈ అనిల్ కుమార్ తెలిపారు. దాని విలువ రూ 80.000 ఉంటుందని ఆయన తెలిపారు ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## నెల్లూరుకు మహిళా ఎస్పీ నియామకం..

**-మొదటిసారిగా మహిళా ఎస్పీ అజంకా వేజెండ్ల.**

మనుబోలు. నెల్లూరుకు మొదటిసారిగా కొత్త మహిళ ఎస్పీ అజంక వేజెండ్ల బాధ్యతలు చేపడతారు. ఇక్కడ పనిచేస్తున్న కృష్ణకాంతను బదిలీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 మంది కొత్త ఎస్పీలను కూటమి ప్రభుత్వం స్థానాచలనం కలిగించింది. కృష్ణ కాంత్ పని చేస్తున్నంత కాలం హత్యలుజరిగాయి ని విమర్శలు మూట కట్టుకున్నారు రౌడీషీటర్లుపెటరేగి పోయారు. ఈ ప్రయత్నంలో రౌడీషీటర్ల పైన కృష్ణ కాంతు కన్నెర చేసి చర్యలు చేపడతామని ఆదేశాలిచ్చిన గంటల వ్యవధిలోనే ఆయనపై బదిలీ వేటు పడింది. ఇంకా చాలామంది డిఎస్పీలు సిఐలు వైకాపా ప్రభుత్వంలో పనిచేసి వాళ్ల ఉప్పు తిని వాళ్లకు సేవలు చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వంలో ఉన్న వైకాపా నాయకులపక్షాన పనిచేస్తున్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు డిఎస్పీలు సిఐలు ఇదే తరహాలో వాళ్ళు కనుసనల్లో పనిచేస్తున్నట్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ప్రయత్నంలో అలాంటి వారిని కూటమి ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని పలు విజ్ఞప్తి చేస్తున్నారు..